W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

20-4-2025


## కేసీఆర్‌ను కలిసిన పువ్వాడ



మహా: తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని కలిసి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ముద్దునూరులో మేట్ల మస్కా

- హైదరాబాద్ నుంచే హాజరు!
- గ్రామస్తుల ఫిర్యాదు... అధికారులు నిర్లక్ష్యం!
- తల్లాడలో ఉపాధి పథకం అవకతవకల చిట్టా
- కలెక్టర్ గారు, మీరు స్పందించాల్సిందే!




10

## సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్దిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు.



09

# మంచినీటి సమస్యకు పరిష్కారం

## శివలింగాపురంలో రూ. 3 కోట్ల వ్యయంతో భారీ నిర్మాణం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషితో నిధులు
- భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, మహా



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం ఏరియాలో రూ, 3 కోట్ల భారీ వ్యయంతో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివలింగాపురంలో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం చాలా సంతోషకరమని మరి కొద్ది నెలలలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నీటి బాధలు తప్పుతాయని ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందిస్తామని వాటర్ ట్యాంక్ కట్టడంలో నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నాణ్యతగా వాటర్ ట్యాంక్ పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి తేవాలని మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు.



02

# మంచినీటి బాధలు ఉండవు

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం





**మణుగూరు, మహా:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం ఏరియాలో రూ, 3 కోట్ల భారీ వ్యయంతో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివలింగా పురంలో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం చాలా సంతోషకరమని మరి కొద్ది నెలలలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నీటి బాధలు తప్పుతాయని ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందిస్తామని వాటర్ ట్యాంక్ కట్టడంలో నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నాణ్యతగా వాటర్ ట్యాంక్ పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందుబ ాటులోకి తేవాలని మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. ప్రజలు త్రాగునీరు సమస్యలతో బాధపడుతున్న తరుణంలో ప్రజల కోరిక మేరకు వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మణుగూరు ఎమ్మార్వో రాఘవ రెడ్డి ,ఎంపీడీవో శ్రీనివాస రావు ,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, మహా:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు శనివారం మణుగూరు, బూర్గంపాడు,మండలాలకు చెందిన 34 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ,12,45,000 ల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 మహా :** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ పి. నాగమణి సూచించారు. మండలం లోని పైనంపల్లి అంగన్వాడీ కేంద్రాలలో శనివారం పోషణ పక్షం కార్యక్రమం ను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పౌష్టికాహారాం ను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆయా లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా సీనియర్ నాయకురాలు లింగమ్మ మృతి



**నెలకొండపల్లి, ఏప్రిల్ 19 మహా:** మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన ఐద్వా సీనియర్ నాయకురాలు కాంపాడు లింగమ్మ(75) శనివారం మరణించారు. ఆమె గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి సంఘం జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సంఘం నాయకురాలు శ్యామలేటి పద్మ, నామవరపు పుణ్యవతి, ముత్తమ్మ, అలివేలు, నామవరపు రాములు, మందుల శ్రీను తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్, 21 న భద్రాచలం రానున్న ఎమ్మెల్సీ కవిత



**మహా భద్రాచలం:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏప్రిల్ 21 న భద్రాచలం రానున్నట్లు స్థానిక బి ఆర్ ఎస్ శ్రేణులు పేర్కొన్నారు. 21 ఉదయం భద్రాచలం రామయ్య దర్శనం అనంతరం స్థానిక హరిత హోటల్ నందు ఉద్యమకారులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. 10 గంటలకు పర్ణశాల పుణ్యక్షేత్రం దర్శించడానికి వెళ్తారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా కమలా రాజశేఖర్

**మహా భద్రాచలం:** భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా కమలా రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ రాజశేఖర్ స్వాతి క్లినిక్ ద్వారా మూడు దశాబ్దాలుగా భద్రాచలం ఏజెన్సీలో సేవలు అందిస్తున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా ఎంపిక అయిన కమల మహిళా వికాస తరంగిణి ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా నూతనంగా నిమించబడిన అధ్యక్షురాలు కమలా రాజశేఖర్ కు ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, హరిచ్చంద్ర నాయక్, పరిమి సోమశేఖర్, బి వి రమణా రెడ్డి,నర్సారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వెనక్కు తీసుకోవాలి




**అశ్వారావుపేట, ఏప్రిల్ 19, మహా:** వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ముస్లింలు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అశ్వారావుపేట పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. జుమ్మా నమాజ్ అనంతరం రింగ్ రోడ్ నుంచి బస్ స్టాండ్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముస్లిం బంధువులతో పాటు కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూభారతదేశం ప్రజాస్వామ్య బాటలో నడవాలంటే మతాలకు అతీతంగా పాలన సాగించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ముస్లింలను అణిచివేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని సంపదను వివిధ మార్గాల్లో ప్రైవేటీకరించిన కేంద్రం, ఇప్పుడు వక్ఫ్ బోర్డు ఆస్తులపై కూడా అధికారం చూపే ప్రయత్నంలో ఉందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు చట్టంలో చేసిన సవరణలతో ముస్లిం సముదాయానికి చెందిన ఆస్తుల పై నియంత్రణ సాధించాలన్న ఉద్దేశమే స్పష్టమవుతోందన్నారు. ముస్లింలను కమిటీలలో చేర్చి నిర్ణయాలు తీసుకుంటే అది న్యాయసమ్మతమా? అని ప్రశ్నిం చారు. హిందూ దేవాదాయ కమిటీల్లో ముస్లింలకు అవకాశం ఇవ్వగలరా? అని నిలదీశారు. సుప్రీంకోర్టు సైతం కేంద్ర విధానాన్ని తప్పుపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తగిన స్పందన కనబర్చాలి. వక్ఫ్ బోర్డు చట్ట సవరణను రద్దు చేసి, ముస్లింల ఆస్తులను వారికే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు వలి పాషా, కాంగ్రెస్ నాయకుడు పాషా, కమ్యూనిస్టు పార్టీకి చెందిన చిరంజీవి, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సంపూర్ణతో పాటు ముస్లిం పెద్దలు ఆసిఫ్, బాబా మేస్త్రి, సర్దార్, నజీర్, అలీం, జలాల్, జాకీర్, అల్లా భక్ష్ పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
20-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# అర్హత లేని అధ్యాపకుల రెగ్యులరైజేషన్

- ఖమ్మంలో అవినీతి అక్రమాల కలకలం!
- కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణలో భారీ ముడుపులు
- యూనియన్ నేతల హస్తం? తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు
- తెలంగాణలో అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం!
- అర్హతలు లేని వారికి పర్మనెంట్ ఉద్యోగాలు

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్రంలో 2023లో జరిగిన కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం జిల్లాలో అర్హత లేని అధ్యాపకులకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రెగ్యులర్ ఉద్యోగాలు కట్టబెట్టిన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ అక్రమాల వెనుక యూనియన్ నేతలు, అధికారుల హస్తం ఉందన్న ఆరోపణలతో పాటు, భారీ మొత్తంలో ముడుపులు చెల్లించినట్లు సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో, నిష్పక్షపాత విచారణ జరిపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదం తెలంగాణ విద్యా వ్యవస్థలో అవినీతి లోతును ప్రశ్నిస్తూ, నిరుద్యోగుల ఆగ్రహాన్ని రగిలిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో 2023లో కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియలో జరిగిన అవకతవకలు రాష్ట్ర విద్యా వ్యవస్థలో అవినీతి లోతును బహిర్గతం చేశాయి. ఖమ్మం జిల్లాలో అర్హత లేని అధ్యాపకులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రెగ్యులర్ ఉద్యోగాలు పొందిన ఆరోపణలు తీవ్ర కలకలం రేపాయి. ఈ అక్రమాల వెనుక జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు, ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల హస్తం ఉందని సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. 2000 నుండి 2011 వరకు తెలంగాణలో అర్హత లేని అనేకమందిని కాంట్రాక్ట్ లెక్చరర్లుగా నియమించారని, వారిలో కొందరు 2023లో రెగ్యులర్ ఉద్యోగాలు పొందారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లా వైరా జూనియర్ కళాశాలలో హిందీ అధ్యాపకురాలు, గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న మరో మహిళా అధ్యాపకురాలు తప్పుడు సర్టిఫికెట్లతో రెగ్యులరైనట్లు సమాచారం. ఈ విషయంపై అధికారులు స్పందించకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. క్రమబద్ధీకరణ ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, ఒక్కొక్కరి నుండి 3 నుండి 4 లక్షల రూపాయల వరకు ముడుపులు వసూలు చేసినట్లు సమాచారం. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులను ప్రలోభపెట్టేందుకు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు రాయబారం నడిపినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ అవినీతి వ్యవహారంలో అధికారులు, యూనియన్ నేతలు కీలక పాత్ర పోషించినట్లు ప్రచారం జరుగుతోంది.

## ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాల ఆగ్రహం

తెలంగాణ గెజిటెడ్ జూనియర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ మాట్లాడుతూ, "అవినీతి, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో సమర్థన లేదు. తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు. అలాగే, డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, "అర్హత, ప్రతిభ ఉన్న నిరుద్యోగులు నిరాశలో ఉంటే, అర్హత లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టడం సిగ్గుచేటు. తక్షణం విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలి," అని పేర్కొన్నారు.

## అక్రమాలకు సపోర్టు చేయం



అవినీతి అక్రమాలు దొంగ సర్టిఫికెట్లతో ఒకవేళ ఎవరైనా ఉద్యోగంలో కొన సాగుతున్నట్లయితే వారికి ఎట్టి పరిస్థితుల్లో సపోర్టు చేసేది లేదని ఉన్నతాధి కారులు విచారణ జరిపించి వారిని తొలగించ వచ్చని తెలంగాణ గెజిటెడ్ జూనియర్స్ అసోసియేషన్ -475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు.

## విచారణ జరిపించాలి: డివైఎఫ్ఐ



తెలంగాణ రాష్ట్రంలో 2023 లో జరిగిన కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణ లో జరిగిన అవక తవకలపై విచారణ జరిపి అక్ర మార్కులపై చర్యలు తీసు కోవా లని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలతో సతమతం అవుతున్న అనేకమంది అన్నీ అర్హతలు, ప్రతిభ కలిగిన పోస్ట్ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులకు ఇటువంటి అవకా శాలు లేక నిరాశని స్పృహలతో ఉంటే మరోవైపు కొద్ది మంది ప్రభుత్వ అధికారులు అర్హతలు లేని వ్యక్తులకు ఎలా మద్దతుగా నిలుస్తారని ప్రశ్నించారు.

# కరకట్ట పునర్మాణం పనులు చేపట్టి లోతట్టు ప్రాంతాలను కాపాడాలి



**మహా భద్రాచలం:** కరకట్ట ఎత్తు వెడల్పు పెంచి తూములు మరమ్మతులు చేపట్టి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ ముదిరాజ్ బజార్, రామాలయ పరిసర ప్రాంతాలను వరద ముప్పు నుండి కాపాడాలి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐఎం ఇంటింటి సర్వేలో భాగంగా ముదిరాజ్ బజార్ రామాలయం ప్రాంతాలలో స్థానిక సమస్యలు సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు సిపిఐ ఎం బృందం దృష్టికి ముంపు సమస్యను తీసుకువస్తూ 20 22 సంవత్సరంలో వచ్చిన వరదలతో ఈ ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయారని మళ్లీ వర్షాకాలం రాబోయేలోపే కరకట్ట పనులు పూర్తి చేయాలని విన్నపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కమిటీ సభ్యులు చుక్క మాధవరావు ధనకొండ రాఘవయ్య శాఖ కార్యదర్శి ధనలక్ష్మి ఆది హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి అండగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్



**మహా భద్రాచలం:** అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని సెట్టి సింధు కి బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. తల్లిదండ్రులు రోజు కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి యొక్క చదువు కష్టంగా మారింది. పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా, ట్రస్టు సభ్యులు దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా నిరుపేద విద్యార్థిని బిఎస్సి నర్సింగ్ చదువు కోసం 22,000/- వేల రూపాయలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు కొప్పుల మురళీ,చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, కోమటిరెడ్డి. చైతన్య , జయరాం, నాగరాజు,బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్, మహమ్మద్. సింధా , జాబిల్లి హాస్పిటల్ నిర్వాహకులు ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# పివిటిజి అధికారిగా నరేష్

**మహా భద్రాచలం:** ఐటీడీఏ కార్యాలయంలోని కొండరెడ్ల విభాగంలో కొండరెడ్ల అధికారిగా (పి వి టి జి) చందా నరేష్ నియమితులయ్యారు. ప్రస్తుతం దమ్మపేట తాసిల్దారుగా పని చేస్తున్న ఆయనను భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగం ఖాళీగా ఉన్న పోస్టులో కొండరెడ్ల గిరిజనుల సంక్షేమ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినందున ఐటీడీఏ కొండ రెడ్ల విభాగం అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని, మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజనుల కుటుంబాలకు నా వంతు సహకారం అందించి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణంలో, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర భద్రాచలం పట్టణం పాత మార్కెట్ మహాత్మ గాంధీ కూడలి నుండి అంబేద్కర్ కూడలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య , భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, తెలంగాణ రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ మరియు భద్రాచల నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రమోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ%శీ% నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ సమానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్గ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని అన్నారు. టీపీసీసీ సెక్రటరీ ప్రమోద్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు





**మహా భద్రాచలం:** శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరోసారి సత్తా చాటారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎండి సన తబస్సుమ్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 27,851 ర్యాంక్ సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అంతేకాకుండా మోతుకూరి శ్రీ తేజ 35,828 ర్యాంకు సాధించి సత్తా చాటగా, కవురు జాహ్నవి సైతం ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి లో 44,598 ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో జరిగిన అభినందన సభలో విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వర ప్రసాద్ బాబు, కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు మాట్లాడుతూ,మొదటి దశ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు నేడు విడుదల చేసిన ఫలితాలను సైతం సత్తా చాటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు నిరంతర పర్యవేక్షణ వ్యక్తిగత శ్రద్ధతో ప్రతి సంవత్సరం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు సాధిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో తమపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించి ఈ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఎండీ. బషీర్ తదితరులు పాల్గొనగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు.

# తహాశీల్దార్ లేక అవస్థలు

**పూర్తి స్థాయిలో జరగని భూ లావాదేవీలు**

**నిలిచి పోయిన వారసత్వాలు**

**దమ్మపేట ,ఏప్రిల్ 19 మహా :** ఏజెన్సీ మండలమైనటువంటి దమ్మపేట లో తహశీల్దార్ లేక రైతులు గందరగోళంలో ఉన్నారు. ఈ మండలానికి తహశీల్దార్ గా రావడానికి గతంలో చాలా పోటీలు పడేవారు. ప్రస్తుత రోజుల్లో దమ్మపేట మండలానికి తహశీల్దార్ గా వెళ్ళాలనే ఆలోచన కూడా కొందరికి రావడం లేదని , అమ్మో...దమ్మపేట , నేను వెళ్ళనంటూ వెనుతిరుగుతున్నారని సమాచారం.



తహశీల్దార్ లేక ఖాళీగా ఉన్న కుర్చీ

వివిధ పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలు

### ఎందుకు ఈ పరిస్థితి ..?

దమ్మపేట లో తహశీల్దార్ గా పనిచేయడం అంటే కోటీశ్వరులం కాబోతున్నామనే ఆశలు అప్పటి రోజుల్లో ఎక్కువగా ఉండేవి.తదనుగుణంగా ఇక్కడ పని చేసిన సోకాల్డ్ తహశీల్దార్ లు అడ్డంగా మూటగట్టుకున్న సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. వీరిలో మహిళా తహశీల్దార్ లు కూడా ఈ వైపు సంపాదనలకు అతీతులు కాలేదనేది ఎక్కడా లేదు. ఐతే ఇటీవల కాలంలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేరుగా ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో ఒక్కసారిగా కార్యాలయ సిబ్బంది ఉలికిపాటుకు గురయ్యారు. ఆ తనిఖీ లలో విస్తుపోయే నిజాలు బయట పడటంతో అందరూ ఆశ్చర్య పోవాల్సివచ్చింది.

### దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళిన తహశీల్దార్

ఆ తర్వాత కొన్నిరోజుల వరకు అంతంత మాత్రంగానే కార్యాలయంలో కార్యకలాపాలు జరిగినప్పటికీ , ఆమ్యామ్యాల రుచి చూసిన తహశీల్దార్ చిన్నగా దీర్ఘకాలిక సెలవు ప్రకటించు కొని దాదాపుగా రెండు మూడు నెలలపాటు కార్యాలయం వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది.

### ఏసీబీలకు పట్టుబడిన అధికారులు

తహశీల్దార్ లేని సమయంలో ఎవరికి వారే యమునా తీరులా కొంతకాలం పాటు దందా వ్యవహారాలు కొనసాగించారు. ఈ వ్యవహారాలు కొద్దిగా శృతిమించడంతో అడ్డంగా దొరికిపోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో సర్వే యర్ చట్టం చేతికి చిక్కితే ,మరొక ఆర్ ఐ బదిలీ అయ్యారు. వెను వెంటనే మరొక ఉద్యోగి కూడా బదిలీ అవడం వెనుక అనేక రహస్య చర్చలు జరిగాయి.

### అమ్మో... దమ్మపేట

అప్పటినుండి తహశీల్దార్ గా పనిచేసేందుకు ఎవరూ రాకపోవడంతో నాడు సెలవుపై వెళ్ళిన అధికారే మరలా రావడంతో దళారీ నాయకులు మరొకసారి ఊపిరి పీల్చుకున్నారు. వచ్చిన తహశీల్దార్ రెండు రోజులు మాత్రమే ఉండి ,చార్జ్ అప్పగించి మరలా శాశ్వతంగా బదిలీ పై వెళ్ళారు.

### నాటి నుండి తహశీల్దార్ లేక

పూర్తి స్థాయి తహశీల్ భాధ్యతలు డిప్యూటి తహశీల్దార్ వాణికి అందించారు. అప్పటినుండి కార్యాలయంలో ప్రతి పని సజావుగానే సాగుతోంది. కాకపోతే ఎఫ్ఏసి అనే ఒక్క కారణంగానే పూర్తి స్థాయిలో భూ లావాదేవీలు జరుపలేక పోతున్నట్లు కొందరు రైతులు తమగోడు వినిపిస్తున్నారు. వివాదరహిత కార్యకలాపాలతోనే తహశీల్దార్ కార్యాలయంలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఐనప్పటికీ కొందరు బడా నాయకులు ,దళారీలు ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో సామరస్యంగా ముందుకు సాగలేక ,పూర్తిస్థాయిలో అధికారాలు లేక ప్రస్తుత ఎఫ్ఏసి తహశీల్దార్ ఎలా సతమతమవుతున్నారో నంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఏజెన్సీ చట్టాలను కాపాడుకోవాలన్నా ,లేదా మరే ఇతర వారసత్వ లావాదేవీలు సక్రమంగా జరగాలన్నా శాశ్వత తహశీల్దార్ ను నియమించాలని పలువురు బాదితులు కోరుతున్నారు.

## ముర్కరాజ్ గుట్టపై మావోయిస్టుల బంకర్




**చర్ల, మహా:** మావోయిస్టులు ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లాలోని పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముర్కరాజు కొండలపై కాంక్రీట్ ఆర్ సీ సీ స్లా బులతో నిర్మించిన బంకర్ ను కోబ్రా 208 భద్రతా బలగాలు గుర్తించాయి.బంకర్ లో మావోయిస్టులు దాచి ఉంచిన ఆరు సోలార్ ప్లేట్లు, ఆరు జర్కిన్ లు,రెండు యూనిఫార్మ్ లు,రెండు సీలింగ్ ఫ్యాన్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కొండలపై ఉన్న పన్నెండు మావోయిస్టుల డంప్ రహస్య స్థావరాలను కనుగొని ధ్వంసం చేశారు. గతంలో కూడా కోమటిపల్లి,తుమ్రేల్ అడవుల నుండి మావోయిస్టులకు చెందిన ఆయుధాల తయారీ పనిముట్లు, పేలుడు పదార్థాలు మొదలైన వాటి డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టు బెటాలియన్ కోర్ ప్రాంతంలో భద్రతా బలగాలు నిత్యం జల్లెడ పడుతున్నాయి.

మహా పత్రిక
ann తెలుగు

# భూ పరిష్కారానికి భూ భారతి

**హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు నూతన భూ భారతి చట్టంలో చక్కని అవకాశం**

**కూసుమంచి, తిరుమలాయపాలెం కేంద్రాల్లో అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్ శ్రీజ**

**కూసుమంచి, ఏప్రిల్ 19, మహా:** భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం ఇంచార్జ్ కలెక్టర్, కూసుమంచి మండలం పాలేరులోని బీ.వి.ఆర్. కళ్యాణ మండపం, తిరుమలాయపాలెం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఖమ్మం ఆర్డీవో నరసింహారావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్ట అమలుకు పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేయడం హర్షనీయమని అన్నారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లాలో అవగాహన సదస్సులను నిర్వహించుకుంటున్నట్లు అన్నారు. గత ధరణిలో లేని అనేక వెసులుబాటులను నూతన చట్టం భూ భారతిలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ, భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాలకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం, భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేశ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి, తిరుమలాయపాలెం ఇంచార్జ్ తహసీల్దార్లు కరుణశ్రీ, సుధీర్ ఎంపిడివోలు వేణుగోపాల్ రెడ్డి, సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు...

**పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరపున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు.**

## గాయపడిన శ్రీనివాసరెడ్డి మృతి



**కూసుమంచి, ఏప్రిల్ 19, మహా:** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమా దంలో ఒక మైనర్ బాలుడు గాయపడగా, ఆయన అదే రోజు చికిత్స పొంది క్షేమంగా ఇంటికి చేరుకు న్నాడు. ఈ ఘటన కూసుమంచి మండల కేంద్రం లోని బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్ద పోచారం గ్రామానికి చెందిన నందిగామ శ్రీనివాస్ రెడ్డి అతని ద్విచక్ర వాహనంపై పోచారం వైపు వెళ్తుండగా, కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా, జీళ్ల చెరువు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడికి స్వల్ప గాయాలైయ్యాయి. కాగా గుర్తించిన స్థానికులు కూసుమంచి లోని వజ్ర హాస్పటల్లో చికిత్స నిమిత్తం తరలించారు.

## గిరిజన సంఘం నేతలు పర్యటన



**కూసుమంచి, ఏప్రిల్ 19, మహా:** గిరిజన తండాలో నేలకోన్న సమస్యలు పరిష్కారానికి తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23న పాలేరు నియోజకవర్గం స్థాయి గిరిజన సదస్సు కూసుమంచి లో జరుగుతున్న సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, కూసుమంచి మండల కార్యదర్శి మూడ్ గన్యా నాయక్, హలవతనరసింహారావు , సంఘం సీనియర్ నాయకులు అలవాటు బాసు నాయక్, హలావత్ చాంప్లా నాయక్, ధరావత్ నాగేశ్వరరావు, మండల పరిధిలో గొరిల్లా పాడు తండా, బూర్రెనుగుట్ట తండా, గన్యా తండా, కోక్యా తండాలో విస్తృతంగా పర్యటించి గిరిజన ఎదుర్కొన్న సమస్యను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వివిధ తండాలో ముందు బజారులో తాగునీరు లేక అల్లాడుతున్నామని అక్కడ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు, పక్క ఇల్లు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉంటున్నామని ఇప్పటివరకు ఎవరు కూడా ఏ ప్రభుత్వం మాకు ఇల్లు మంజూరు చేయలేదని అక్కడి పేద గిరిజనులు తెలిపారు.

## వైకుంఠదామంలోనే ప్రాణాలు వదిలాడు.



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 మహా:** అందరూ చనిపోయిన తరువాత అక్కడికి వెళ్తారు... కానీ ఓ యువకుడు అక్కడ ఇంటికి శవమై వచ్చాడు... వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన భూక్యా మల్సూర్ (26) అనే యువకుడు కు గత ఆరేళ్ల క్రితం వివాహామైంది. రెండేళ్ల తరువాత వివిధ కారణాల వలన భార్యభర్తలు విడాకులు తీసుకున్నారు. ఆ తరువాత అతడు కు వివాహం కాలేదు. దీంతో జీవితం పై విరక్తి చెంది ... మద్యం కు బానిసైయ్యాడు. ఈ క్రమంలో శనివారం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠదామంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను -స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్టుమార్టమ్ నిర్వహించారు.

## ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి




**పాలేరు - మహా:** ల్లాలో ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండలం లోని పాలేరు లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిరావాలి



**కరకగూడెం,మహా:** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కరకగూడెం మాజీ ఎంపీపీ రేగా కాళిక కోరారు. అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో హామీలను తుంగలో తొక్కారని,కాంగ్రెస్ మోసాలు,అరాచకాలకు ప్రజలు విసిగిపోయారని బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలకు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు,పార్టీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## గోదావరిలో మునిగి బాలుడు మృతి



**మహా భద్రాచలం:** పట్టణంలోని ముదిరాజ్ బజారుకు చెందిన హర్షవర్ధన్ (15) ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి మృతిచెందాడు. కుటుంబ సభ్యులతో కలిసి గోదావరిలో బట్టలు ఉతకాడానికి వెళ్లిన హర్షవర్ధన్ గోదావరిలో స్నానం చేద్దామని వెళ్లి లోతు తెలియక నీటిలో మునిగి మరణించాడు.కుటుంబ సభ్యులు హర్ష వర్ధన్ నీటిలో మునిగిపోవడం చూసి గట్టిగా కేకలు వేయడంతో కరుకు ప్రసాద్ గజ ఈత గాళ్ళు బృందం యువకుని రక్షించడానికి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.కాగా మృతి చెందిన బాలుడు 8 వ తరగతి చదువుతున్నాడు.

## ఎమ్మెల్యే పాయంను సన్మానించిన మున్నూరు కాపులు



**మణుగూరు, మహా:** మణుగూరు ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు కళ్యాణ మండపం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న విషయాన్ని వివరించి అక్కడే బోరును ఏర్పాటు చేయడానికి నిధులను మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మున్నూరు కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణ మోహన్,గాండ్ల సురేష్,మామిడిపల్లి సీతారాములు,ఎడవల్లి వెంకటయ్య, గాజుల రమేష్,మల్లె మొగ్గల రంగారావు,మర్రి సారంగపాణి, శివయ్య, దాచేపల్లి శ్రీనివాస్, గాండ్ల మల్లయ్య, భువనగిరి శివ సైదులు,పోట్ల ముత్తయ్య,ఏనుగుల శ్రీనివాస్, మిరియాల భాస్కర్, పులిశెట్టి బాబు, తూపూడి శ్రీనివాస్, లక్ష్మీశెట్టి ప్రసాద్,అడపాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణలు రద్దు చేయాలి




**కరకగూడెం,మహా:** వక్ఫ్ బోర్డులోని ప్రతిపాదిత సవరణలపై ముస్లిం సమాజం నుంచి రోజు రోజుకు ఆందోళన కార్యక్రమాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో వక్ఫ్ బోర్డులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన కొన్ని సవరణలను వ్యతిరేకిస్తూ శనివారం కరకగూడెం జామా మస్జీద్ నుండి కరకగూడెం తహసీల్దార్ కార్యాలయం వరకు మండల ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ ఆస్తుల పవిత్రతను కాపాడాలని శాంతియుత నిరసన తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించార. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందిన పవిత్రమైన ధార్మిక మరియు సామాజిక సంపదని వీటిని పరిరక్షించడం వాటి యొక్క అసలు లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించడం వక్ఫ్ బోర్డు యొక్క ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించబడిన కొన్ని సవరణలు వక్ఫ్ బోర్డు యొక్క స్వయంప్రతిపత్తిని తగ్గించడమే కాకుండా వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ప్రభుత్వ జోక్యానికి అవకాశం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.షేక్ సోందు పాషా,సయ్యద్ సజ్జాద్ హుస్సేన్,పఠాన్ యాకుబ్ ఖాన్,అక్బర్ ఖాన్,రఫీ,ఖలీల్,ఆరిఫ్,షేక్ యాకుబ్,గయాస్, సయ్యద్ అన్వర్,షేక్ అజ్జు,ఇలియాజ్,రియాజ్,ఎండీ ఖయ్యుమ్,పలు మస్జీద్ ల మౌలిసాబ్ లు,మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేషనల్ స్కేటింగ్ కు ఎంపికైన ఆదివాసి యువతి



**దమ్మపేట ,ఏప్రిల్19 మహా :** ఇటీవల చెన్నై రీజినల్ స్పోర్ట్స్ మీట్ 2025లో జరిగిన , స్పీడ్ స్కేటింగ్ స్పోర్ట్స్ సబ్ జూనియర్స్ విభాగంలో మండలానికి చెందిన బెజ్జర తేజస్వి చక్కని ప్రతిభ ను కనబరచి ,పలువురి మన్ననలు అందుకుంటోంది. పలు పథకాలను తమ స్వంతం చేసుకొని ఏకంగా నేషనల్ స్థాయి లో జరిగే స్పీడ్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక కాబడింది. మండల పరిదిలో ఉన్న అంకంపాలెం గ్రామానికి చెందిన గిరిజన యువతి కావడం ,అందునా మాజీ జడ్పీటీసీ దివంగత కోంద్రు శ్రీరాములు ముని మనవరాలు కావడం చేత పలువురు గిరిజన కుటుంబీకులు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకుంటున్నారు. వరసగా స్కేటింగ్ వన్ ల్యాప్ రోడ్ లో స్వర్ణం ,రెండు వేల మీటర్ల స్కేటింగ్ లో రజతం ,వెయ్యి మీటర్ల లోనూ రజతం సాధించిన ఘనతను దక్కించుకుంది. విషయం తెలుసుకున్న అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తేజస్వి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు అందజేశారు. పలువురు గ్రామస్థులు మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. మండల కాంగ్రెసు యూత్ అధ్యక్షుడు కాకా రమేష్ , వాసవీ క్లబ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ దారా మల్లిఖార్జున రావు ,మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెశిడెంట్ దారా యుగంధర్ లు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

# 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళీ శాఖల మంత్రి తుమ్మల




**ఖమ్మం, ఏప్రిల్ -19:మహా:** రఘునాథ పాలెం మండలంలో కూరగాయలు పండించుకునే రైతులకు లాభం చేకూర్చేలా మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతు బజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని, కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటున్నారని, వారికోసం చిన్న రైతు బజార్ ఏర్పాటు చేస్తే రైతులకు, వినియోగదారులకు లాభం జరుగుతుందని అన్నారు. 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తారని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. మండలంలో వేరే ప్రాంతాలలో పండించే రైతులు కూడా అవసరమైతే కూరగాయలు చెడిపోకుండా, ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం నుండి తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్ కు వచ్చి కొనుక్కునేలా పేరు తెచ్చుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



**ఖమ్మం, ఏప్రిల్ -19:మహా:** దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీసు కమీషనర్ సునీల్ దత్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని, కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని, ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు

**కారేపల్లి, మహా:** పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాల కార్యక్రమాన్ని శనివారం ప్రారంబించారు. పశువర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని కారేపల్లి మండలం లింగంబంజరలో నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యురాలు కే.శ్యామల మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే పశువులు కృశించుక పోవటం, పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గపోతాయన్నారు. ఈ వ్యాది సోకిన పశువులు మృత్యువాత పడే అవకాశంకూడా ఉంటుందనితెలిపారు. ఏడాదికి రెండు సార్లు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని పశువుల పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గోపాల మిత్ర రేగళ్ల మంగయ్య, సహయకులు రవి, రైతులు సురపురెడ్డి ఇంద్రారెడ్డి, బాషం రామారావు తదితరులు పాల్గొన్నారు.






# కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి

**తల్లాడ, ఏప్రిల్, 19( మహా):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన తల్లా రాణికి కల్యాణ లక్ష్మి చెక్కు మంజూరు అయింది. ఈ సందర్భంగా శనివారం తల్లాడలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ్ లక్ష్మి పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి తాళ్ల జోసెఫ్, తుమ్మలపల్లి రమేష్, గోగుల రాఘవ, కోసూరు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి

**కారేపల్లి, మహా:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకవచ్చిందని సింగరేణి తహసీల్దార్ ఎస్. సంపత్‌కుమార్ అన్నారు. శనివారం సింగరేణి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో భూ భారతిపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు. మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చున్నారు.

## నేడు కారేపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కారేపల్లి, మహా:** కారేపల్లి క్రాస్ రోడ్‌లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం కారేపల్లి, రామలింగాలపల్లి క్రాస్‌రోడ్ పరిధిలో విద్యుత్ నిలిపేస్తున్నట్లు ఏఈ సురేందర్‌రెడ్డి తెలిపారు. 11కేవీ కారేపల్లి టౌన్ ఫీడర్‌లో లైన్ మరమ్మతులు నిర్వహిస్తున్న దానికి ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గృహ, వ్యవసాయ పంపు లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

## రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదు:-మట్టా రాగమయి

**తల్లాడ, ఏప్రిల్, 19( మహా):** రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదని,దేశ ప్రజలకు కనిపించని రక్షా కవచమని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి శనివారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు.

## ఆర్టీసీ బస్ సర్వీస్‌ను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే

**కారేపల్లి, మహా:** ఇల్లందు నుండి కారేపల్లి, గేటుకారేపల్లి, కమలాపురం మీదిగా ఖమ్మం వరకు నడిచే నూతన ఆర్టీసీ సర్వీస్ ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ శనివారం ప్రారంభించారు. ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి ఆలయం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి పచ్చ జెండా ఊపి బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. బస్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రయాణించారు. అనంతరం ఎమ్మెల్యే సూర్యతండా ప్రాథమికోన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఎమ్మెల్యే అవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు కలుపుతూ బస్ సర్వీస్ ప్రారంభించటం అనందంగా ఉందన్నారు. ఈ సర్వీస్‌ను గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, పెద్దబోయిన ఉమాశంకర్, గుగులోత్ పద్మమంగ్యా, ఎండీ.యాకూబ్ అలీ, నాగండ్ల జగన్, బోడా సెట్రాం పాల్గొన్నారు.



## గిరిజన ప్రాంతాల సమస్యపై చిన్నచూపు



**కారేపల్లి, మహా:** గిరిజన ప్రాంతాల సమస్యలపై పాలకులు చిన్నచూపు ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుకొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు విమర్శించారు. కారేపల్లి మండలం అనంతారం గ్రామం నుండి గేటుకారేపల్లి రైల్వే మొండి గేటు వరకు కిలోమీటరు రహదారి అధ్వనంగా మారింది. కంకరతేలి ఆ రహదారిపై వాహనాలు వెళ్లటానికి అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉంది. నాల్గు గ్రామాలను కలిపి ఈ హదారి ఏండ్లు గడుస్తున్న బీటీగా మారటం లేదు. 2006లో ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద మంజూరై గుత్తేదారు మధ్యలోనే పనులు నిలిపివేశారు. అప్పటి నుండి 20 ఏండ్లు గడుస్తున్న ఆ రహదారికి మోక్షం లేకుండా పోయింది. తమ రహదారిని సమస్యను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వే బృందానికి గ్రామస్తులు శనివారం పాదయాత్ర చేస్తూ తమ సమస్యలను వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు ఎల్లెబోయిన రాధ, రాజేందర్, పాపారావు, శ్రీను, సుక్కారు, అర్జున్, బ్రహ్మం, ఈసం నర్సింహరావు, లెనిన్‌కుమార్, ఎం. రేవతి, టీ.సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గ్రామపంచాయతీ ఎదుట గ్రామస్తులు ధర్నా



**కారేపల్లి, మహా:** సింగరేణి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు లేక దారులు ఆధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీలు, సీసీ రోడ్డులు వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పధకాలకు చేసుకున్న దరఖాస్తులు వెంటనే పరిశీలించి లబ్ధిచేకూర్చలని నినదించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో సమస్యలు తిష్టవేశాయన్నారు. ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న డ్రైనేజీ పూడిక తీయక దోమలకు నెలవుగా మారిందన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అన్నికాలనీలలో పైప్ లైన్ వేయాలన్నారు. రైల్వే లైన్ విస్తరణలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోతున్నారని, వారికి బహిరంగ మార్కెట్‌కు మూడిరతల పరిహారంతో పాటు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కే.ఉమావతి, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, అన్నవరపు కృష్ణ, పాసిన్ని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు, కొండెబోయిన రమ్య, సంతోష్, సాత్విక్, రాజలింగం, తాళ్లూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎక్సలెంట్ భాషా హై స్కూల్లో గ్రాడ్యుయేషన్







**పినపాక, మహా:** పినపాక మండలం, ఇ. బయ్యారం క్రాస్ రోడ్ లోని ఎక్సలెంట్ భాషా హై స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. విద్యార్థిని,విద్యార్ధులకు ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైనదన్నారు. విద్యార్థులు ప్రాథమిక విద్య నుండే చదివే ప్రతి అంశం పట్ల పూర్తి అవగాహనతో పరిశీలన చేసి, అర్థం చేసుకుంటూ చదవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్ట పడుతూ కాకుండా ఇష్టపడి చదవాలని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్ధులకు ప్రశంసా పత్రాలను అందించారు.ఈ వేడుకలలో విద్యార్థినుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థిని,విద్యార్ధుల నృత్య ప్రదర్శనలు,కేరింతలతో పాఠశాల వాతావరణం ఎంతో కోలాహలంగా మారింది. వేడుకలలో ఎక్సలెంట్ విద్య సంస్థల కరెస్పాండెంట్ ఖాదర్ ,డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్,నర్సారెడ్డి,బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్.. స్పందించండి!

**ముద్దునూరు ఉపాధిలో మేట్ల మస్కా**

**హైదరాబాదులో ఉన్న ముద్దునూరు మస్టర్‌లో హాజరు**

**మండల అధికారుల తనిఖీల్లో నిజాలు నిగ్గు తేలేనా?**

**నాయకుల ఒత్తిడితో కనుమరుగయ్యేనా?**




**తల్లాడ, ఏప్రిల్, 19( మహా):** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేందుకు ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధి హామీ పథకం అక్రమార్కుల సంపాదన కు ఒక వరం లా మారింది.ఉపాధి హామీ పథకం పనులపై అధికారుల పర్యవేక్షణ లోపంతో ఫీల్డ్ అసిస్టెంట్ లేనిచోట పంచాయతీ కార్యదర్శి,సీనియర్ మేట్లతో కలిసి తమ ఇష్టం రాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిధులను కొల్లగొడుతున్నారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులపై గత సంవత్సరం నుంచి జరుగుతున్న అవకతవకలపై కొంతమంది గ్రామస్తులు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేయగా,శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి,ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ తో కలిసి ముద్దునూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను తనిఖీ చేశారని తెలిపారు.ఈ తనిఖీలలో మండల అధికారులకు విస్తూ పోయే నిజాలు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ.. పూర్తిస్థాయిలో విచారణ కాలేదని,కాలయాపన చేసి మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపించారు.రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నవారికి కూడా హాజరు వేయటమే కాకుండా తమ బంధువులకు సైతం హాజరు వేసి ఉపాధి కూలీ డబ్బులు స్వాహా చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.క్షేత్రస్థాయిలో ఉపాధి కూలీలు పనులకు రాకపోయినా వారికి హాజరు వేసి కూలీలకు వచ్చిన సొమ్మును మేట్ల తో కలిసి కొంతమంది అధికారులు చేతులు కలిపి కాజేస్తున్నారని కూలీలు ఆరోపిస్తున్నారు.ఈ తతంగం పై అధికారులకు ఫిర్యాదు చేస్తే వెంటనే మేట్లకు సమాచారం అందించి గ్రామంలో గొడవలకు కారణమయ్యే వాళ్లని దీంతో అవినీతిపై మండల అధికారులకు సమాచారం ఇవ్వాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారం పై స్పందించి,విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముద్దూనూరు గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

## ప్రతీ దరఖాస్తు కు రశీదు ఇవ్వండి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 మహా:** రెవిన్యూ గ్రామ సభలో రైతులు అందించే ప్రతీ దరఖాస్తు కు రశీదు లు ఇవ్వాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ యం. రాజేశ్వరి అన్నారు. మండలం లోని మంగాపురంతండా, నేలకొండపల్లిలో శనివారం జరిగిన గ్రామ సభలను ఆమె తనీఖీ చేశారు. నేలకొండపల్లి లో 54, మంగాపురంతండా లో 223 దరఖాస్తులను రైతులు అందించారు. వీటి లో ఏ సమస్యలు ఎక్కువగా ఉన్నాయోనని పరిశీలించారు. రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెల్ప్ డెస్క్ లో రైతులకు సహాయం అందించాలని ఆదేశించారు. రైతులు ఇచ్చే, దరఖాస్తులను ఏ విధంగా నమోదు చేస్తున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... రైతులకు గ్రామ సభల గురించి సందర్భంగా ఆమె మాట్లాడారు... రైతులకు గ్రామ సభల గురించి ప్రచారం చేయించాలని సూచించారు. గ్రామ సభ ముందు రోజే గ్రామంలో టమకా వేయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తహాశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, తపుజ్జుల్ హుస్సేన్, డిప్యూటీ తహాశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి పాల్గొన్నారు.

## రైస్ మిల్లు బూడిదలో పడ్డ యువకుడు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 మహా:** ప్రమాదవశాత్తు రైస్ మిల్లు కి చెందిన బూడిదలో పడటంతో తీవ్ర గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని ఓ రైస్ మిల్లు లో శనివారం ప్రమాదం జరిగింది. మిల్లులో బూడిద ను పక్కకు నెట్టేందుకు నేలకొండపల్లి కి చెందిన జెసీబీ ని పిలిపించారు. జెసీబీతో బూడిదను పక్కకు జరుపుతుండుగా... ప్రమాదవశాత్తు జేసీబీ డ్రైవర్ ఉపేందర్ బూడిదతో పడ్డాడు. మంటలు తట్టుకోలేక ఆరవటంతో స్థానిక హమాలీలు, మిల్లులో పని చేసే ఇతర కార్మికులు ఘటనా స్థలం కు చేరుకుని అతి కష్టంగా బయటకు తీశారు. అప్పటికే ఒంటి నిండా బొబ్బలు వచ్చి తోలు ఉడిపోతున్నాయి. వెంటనే మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. స్థానికులు సకాలంలో స్పందించటంతో ప్రమాదం తప్పింది. ఇదే మిల్లులోనే ఓ మహిళా కార్మికురాలు రెప్పపాటులో చావును తప్పించుకుంది. మిల్లు యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవటం వలనే ఇలాంటి ప్రమాదాలు �園 జరుగుతున్నాయని...పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి మిల్లులో సౌకర్యాలపై సమగ్ర విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## చెరువు అలుగును పరిశీలించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, మహా:** మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలో గల సుమారు నాలుగువేల ఎకరాల ఆయకట్టు సామర్థ్యం గల అత్యంత పురాతన ఊర చెరువు అలుగును పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. వర్షాకాలంలో చెరువు నుండి వరద నీరు అలుగు గుండా శాంతినగర్ మరియు మాలపల్లి గ్రామాల్లో సుమారు 50 ఇండ్లు మరియు 200 ఎకరాల పంట నష్టం జరుగుతుందని...అట్టి సమస్యకు శాశ్వత పరిష్కరించడానికి ఇరిగేషన్ శాఖ అధికారులతో అలుగు ప్రాంతాన్ని ఎమ్మెల్యే పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ఊర చెరువు వరద అలుగు వల్ల దిగువన ఉన్న ఇండ్లు పొలాలు దెబ్బతినకుండా అలుగు మార్పిడి చేయడం జరుగుతుందని త్వరలో అధికారుల ద్వారా పూర్తి నివేదికను తెప్పించుకొని శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సింగరేణి , ఇరిగేషన్ అధికారులు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

**తల్లాడ, ఏప్రిల్, 19( మహా):** కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాల ఉత్పత్తిదారులకు 1,50000 రూపాయలు బోనస్ గా పంపిణీ చేస్తున్నట్లు ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పల్నాటి సత్యం తెలిపాడు.బోనస్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం నందు కృష్ణా మిల్క్ యూనియన్ వారి బోనస్ పంపిణీ కార్యక్రమము ఆ సంఘ సూపర్వైజర్ ప్రభాకర్ అధ్యక్షతన శనివారం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాటి సత్యం మాట్లాడుతూ సంస్థ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యం లో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని దానిలో భాగంగా 2024-2025 సంవత్సరానికి గాను మొదటి విడత ఫిబ్రవరి నుండి మార్చి వరకు 2మాసములకు



10% బోనస్ గా కుర్నవల్లి గ్రామం లోని మూడు పాల శీతలీకరణ సంఘాల పరిధిలో కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో 1,50,000 రూపాయలను పాల ఉత్పత్తి దారులకు పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు.కృష్ణా మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తిదారులకు గరిష్ట ధర,ధరవ్యత్యాసం బోనస్ తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది అని,పాల ఉత్పత్తిదారుల పశు వులకు 20% ప్రోటీన్ కలిగిన పశుదాణా ను తక్కువ ధరకు,మార్కెట్ కంటే తక్కువ ధరకు మంచి పోషక విలువలు కలిగిన కాల్షియం,మినరల్ మిక్చర్ గోల్డ్ లను అందించడం జరుగుతుంది అని,పశువుల పాల దిగుబడి పెంపొందించాలి అనే లక్ష్యంతో మంచి మేలు జాతి ముర్రా వీర్యం (సేమన్)ను పాల ఉత్పత్తిదారుల పశువులకు అందించుట, ఉచితంగా నట్టలనివారణ డివార్మింగ్ మందులను, అత్యవసర సంచార పశు వైద్య సేవలు అందించడంతోపాటు,క్షీర బంధు, కళ్యాణమస్తు,ప్రతిభ వంటి పథకాలతో పాల ఉత్పత్తిదారుల కు అండగా నిలుస్తున్నది అని తెలిపారు. పాలసీతలీకరణ సంఘ ప్రెసిడెంట్లు అయిలూరి కృష్ణవేణి,శీలం సత్యవతి,శీలం రామకృష్ణారెడ్డి,పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సెంట్రల్ కమిటీ భారీ ర్యాలీ

**మధిర ఏప్రిల్ 19 మహా:** ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మధిర పట్టణము నందు వక్ఫ్ సవరణ చట్టము 2025 ను వ్యతిరేక నిరసన తెలియజేస్తూ ముస్లింలకు నష్ట దాయకముగా నున్న ఈ నల్ల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానిక పలు రాజకీయ పార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ముస్లిం సోదర సోదరీమణులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై వక్ఫ్ సవరణ చట్టం 2025 రద్దు చేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని, మతతత్వం నశించాలని, భారత రాజ్యాంగం వర్ధిల్లాలని, సర్వ మతాల ఐక్యత వర్ధిల్లాలని, వక్ఫ్ ఆస్తులు రక్షించాలని నినదిస్తూ, వైయస్సార్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వద్దకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పించి అక్కడి నుండి మధిర తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి అక్కడ తహసిల్దార్ రాంబాబుకి మెమోరాండం సమర్పించినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాఅతి, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్ మీరా, మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్, ఉపాధ్యక్షులు యండి జమీర్, షేక్ సైదులు, ఎర్రుపాలెం మండల కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ, కోశాధికారి షేక్ నాగుల్ మీరా, బోనకల్ మండలం అధ్యక్షులు జనాబ్ షేక్ మహబూబ్ పాషా, షేక్ జానీ మియా మరియు కాంగ్రెస్ పార్టీ సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకట రమణ గుప్తా సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, సిపిఎం నాయకులు పాపినేని వెంకట నరసయ్య తదితర ముస్లిం సంఘం నాయకులు డాక్టర్ పాల్గొన్నారు.



## విశ్వహిందూ పరిషత్ ఖమ్మం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన



**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద హిందువుల ఐక్యమత్యము నిరూపించుకోవాలని ఎన్నో హిందూ సంఘాల నాయకులు , ధార్మిక సంస్థల నాయకులు , వందలాది హిందువులు కదిలి వచ్చారు . ఈ నిరసన కార్యక్రమం లో హిందువు ల పై జరుగుతున్న హింస ఆపాలి అంటూ నినాదాలు చేస్తూ తక్షణమే పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమం లో అన్ని హిందూ సంఘాలు పాల్గొన్నాయి . ఈ విషయాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందచేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోనాల రామకృష్ణ , విభాగ కార్యదర్శి బాలాజీ , ఉపాధ్యకుడు శ్రీనివాస్ , కార్యదర్శి కృష్ణ , కోశాధికారి రవి , దుర్గవాయిని , మాతృశక్తి సభ్యులు మరియు ముఖ్య అతిథిగా కేంద్ర పరిషత్ గో రక్ష ప్రముఖ్ శ్రీ కేశవరాజ్ పాల్గోన్నారు .

## సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట



**ఖమ్మం - మహా:** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగు తోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్దిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

## వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 (మహా):** సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో మరిన్ని గనులు, ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరాం తెలిపారు. నైనీ బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా, నమ్మకం అందరిలో కలిగిందన్నారు. నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించిన సందర్భంగా శనివారం సింగరేణి భవన్ లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సీఎండీ ఎన్.బలరాంకు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో పాటు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారుల సహకారం ఉందని, తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులు కూడా తమ వంతుగా కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు.






## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 ( మహా):** పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఒ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, రేగళ్ల సెక్టార్ గంగమ్మకాలనీ క్రాంతినగర్ అంగన్వాడి కేంద్రం టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకుకూరలు, చిరుధాన్యాలు,పండ్లు తీసుకోవాలన్నారు.

## రాజీవ్ యువ వికాస సర్వేపై అధికారుల దిశానిర్దేశం



**ఖమ్మం - మహా:** ఖమ్మం పురపాలక కార్యాలయంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కొత్తగా నియమితులైన వార్డు అధికారులతో సమా వేశం జరిగింది. రాజీవ్ యువ వికాస పథకంలో భాగంగా సర్వేను ఎలా నిర్వహిం చాలో సూచనలు ఇచ్చారు. దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలించేందుకు వార్డు అధికారులకు ఒక వారం గడువు ఇవ్వబడింది. ఈ సమయానికి లోపు అర్హులను నిజాయితీగా, పారదర్శకంగా గుర్తించి, తప్పులు లేకుండా ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడడమే ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాల యువత అనుసూచిత జాతులు, అనుసూచిత తెగలు, పక్క వర్గాలు, మైనారిటీలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువత %-% సాధికారత సాధించేందుకు ఇది దోహదపడుతుందన్నారు.

# ముద్దునూరులో మేట్ల మస్కా

- హైదరాబాద్ నుంచే హాజరు!
- గ్రామస్తుల ఫిర్యాదు... అధికారులు నిర్లక్ష్యం!
- తల్లాడలో ఉపాధి పథకం అవకతవకల చిట్టా.
- కలెక్టర్ గారు, మీరు స్పందించాల్సిందే!

**తల్లాడ - మహా:** భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగానికి పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్రంలో బహుళ గ్రామాల్లో ప్రజల శ్రమకు మార్గం కాక, కొందరి చేతుల్లోకి చిక్కి అవినీతి పంట పండించే సాధనంగా మారుతోంది. ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండలం, ముద్దునూరు గ్రామంలో చోటుచేసుకుంటున్న దారుణమైన మలినాలను చూసినప్పుడు ఈ మాట అక్షరాలా నిజమైపోతుంది. ఎక్కడ పని చేయని వారికీ హాజరు వేయడం, హైదరాబాద్ లో ఉండే వ్యక్తుల పేర్లతో కూలీ డబ్బులు వసూలు చేయడం, ఫీల్డ్ అసిస్టెంట్ లేని అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ మేట్లు, పంచాయతీ కార్యదర్శులు కలిసి ప్రభుత్వ నిధులను కొల్లగొడతుండటం%ొ% ఇవన్నీ గ్రామీణ పాలనలోని తీవ్ర వైఫల్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రజల ఫిర్యాదులు అధికారుల చెవులకు ఎక్కినా, స్పందనలో స్పష్టత లేక, శాసనంలో న్యాయం కనబడక, బాధితులు ప్రశ్నలు వేస్తున్నారు.

### ముద్దునూరులో 'ఉపాధి' పేరుతో దోపిడీ ఘోరరూపం

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం ముద్దునూరులో జాతీయ ఉపాధి హామీ పథకం ముద్దుగా మారింది. పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యమైన నిరుద్యోగ గ్రామీణ ప్రజలకు పని కల్పించాలన్న తత్వం, ఇక్కడ అధికారి%-%మేట్ల చేతుల్లో ఆటబొమ్మగా మారింది. ఫీల్డ్ అసిస్టెంట్ లేని ఖాళీని తమకు అనుకూలంగా మలచుకుంటూ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సీనియర్ మేట్లు కలసి హాజరు పట్టికలతో ఆటలు ఆడుతున్నారు.

### ఫిర్యాదుల ప్రాముఖ్యత..

ఈ దుర్వినియోగాన్ని గ్రామస్థులే గుర్తించి, మండల అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేశారు. వారి స్పందనలో భాగంగా శనివారం ఎంపీడీఓ, ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అదనపు ప్రోగ్రాం ఆఫీసర్‌తో కలిసి ముద్దునూరులో తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లోనూ పూర్తిస్థాయి విచారణ జరగలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం ముసుగు చర్యలకే పరిమితం చేసినట్టు సమాచారం.

### హైదరాబాదులో ఉండి హాజరుగా?

ఒకవైపు ఉపాధి పనులకు దరఖాస్తు చేసుకుని స్థానికంగా పని చేసే వారికి కూడా పూర్తిగా ఉపాధి లేకపోగా, హైదరాబాద్ లో ఉండే వారిపేరు వాడి హాజరు చూపించి, వారి ఖాతాలో డబ్బులు వేసి సొంతజేబుకు మళ్లించడమంటే పథకాన్ని చాటుగా దోచే ప్రయత్నమే. అంతే కాక, బంధువుల ఖాతాల్లో కూడా ఇలా డబ్బులు జమ అవుతున్నాయని గ్రామస్తుల ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి.

### ఫిర్యాదు చేస్తే బెదిరింపులు

పథకానికి సంబంధించిన అక్రమాలను పట్టబోట్టి ఫిర్యాదు చేసిన గ్రామస్తులకు మేట్లవారి నుంచి బెదిరింపులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. "ఎవరి పేర్లను చెప్పారో తెలుసుకొని వారిని గ్రామంలో బహిష్కరిస్తామన్న హెచ్చరికలు వస్తున్నాయి" అని స్థానికులు వేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దగ్గర సానుభూతి లభించక, మేతలను తప్పు పట్టినా వారు ముందుగా సమాచారం అందించటం వల్ల అసలు దర్యాప్తే తడిసిముద్దవుతోంది.

### కలెక్టర్ స్పందించాల్సిన అవసరం

**మండల స్థాయిలో జరిగిన తనిఖీలు, ఫిర్యాదులపై స్పందన సరిపడదన్న భావన ప్రజల్లో ఏర్పడింది. పథక దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ చేయాలి, బాధ్యులను శిక్షించాలి, లేదంటే ఈ పథకం పట్ల ప్రజల నమ్మకం పూర్తిగా పోతుంది. ముఖ్యంగా ఉపాధిని నమ్ముకున్న నిరుపేద రైతులు, కూలీలు మళ్ళీ నిరాశలోకి జారిపోతారు.**

### ఇది ఒక గ్రామ సమస్య కాదు

ఇలాంటి దుర్వినియోగం ఒక్క ముద్దునూరుకే పరిమితమై ఉండదని, మండలాలవారీగా పరిశీలన చేస్తే మరెన్నో గ్రామాల్లో ఇదే దుస్థితి బయటపడే అవకాశం ఉందని ప్రజాప్రతినిధులు అశంకిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేయాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో పాగి శశాంక్ ప్రతిభ

**మధిర ఏప్రిల్ 19 మహా:** జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో పట్టణానికి చెందిన పాగి శశాంక్ ప్రతిభ చూపించాడు జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలను జాతీయ పరీక్షల సంస్థ శుక్రవారం రాత్రి విడుదల చేసింది. ఈ పరీక్షా ఫలితాల్లో మధిర ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ జాతీయస్థాయిలో క్యాటగిరి విభాగంలో 8,415 వ ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా దేశ స్థాయిలో జరిగిన పరీక్షలో ప్రతిభ చూపిన రాగి శశాంక్ ను దేశస్థాయిలో ర్యాంకు సాధించేందుకు విద్యార్థిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను స్థానిక ప్రజలు పుర ప్రముఖులు రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు శశాంక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు



# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 (మహా):** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అతను కలెక్టర్ విద్యాచందన తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా నీటి పారుదల శాఖ ఈ ఈ అర్జున్ రావు , మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, పౌరసరఫరాల శాఖ అధికారులు త్రినాథ్ బాబు, రుక్మిణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వెదురు సాగు పై అవగాహన కల్పించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 (మహా):** జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు మరియు ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభకు ఉప్పెనలా కార్యకర్తలు తరలిరావాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19 (మహా):** 27న వరంగల్ లో జరగనున్న బి ఆర్ ఎస్ సభతో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా ప్రతి కార్యకర్త సభకు హాజరు కావాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం చుంచువల్లి మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి స్వగృహంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వనమా రాఘవ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కెసిఆర్ హయంలో తెలంగాణ పురోగమన పాలన జరిగితే కాంగ్రెస్ పాలనలో తిరోగమన పాలన నడుస్తుందని, ప్రతి కార్యకర్త 27 న జరుగే వరంగల్ సభలో పాల్గొని కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని వనమా రాఘవ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఒక స్వర్ణ యుగం,ప్రజల మనిషి కేసీఆరేనని వనమా రాఘవ కితాబిచ్చారు. చుంచుపల్లి మండలం నుండి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు చలో వరంగల్ సభకు తరలిరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.